ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 26-04-2026 పేజీలు : 16



## ఘనంగా ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభం



13 పేజీలో...

# 40 బస్తాల నల్ల బెల్లం పట్టివేత

## - నలుగురిపై కేసు నమోదు
## - ఎస్సై రమేష్ బాబు

నెల్లికుదురు. ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర: అక్రమార్కులు అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం,పటిక, నాటు సారా ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకొని నలుగురిపై కేసు నమోదు చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో శనివారం ఉదయం పెట్రోలింగ్ చేస్తూ పార్వతమ్మ గూడెం క్రాస్ రోడ్ వద్దకు వెళ్లిన క్రమంలో అక్రమంగా 20 క్విం.ల సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం,100 కేజీ ల పటిక, 10 లీటర్ల నాటు సారాయి తరలిస్తున్న అశోక లేలాండ్ ట్రాలీ, పాసింజర్ ఆటో కనబడ్డాయి.వెంటనే వాటిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. బెల్లం విలువరు రూ. 2లక్షలు కాగా, పట్టిక రూ. 10 వేలు, నాటు సారాయి రూ. 4 వేలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. సంబంధిత చట్ట వ్యతిరేక కార్యక్రమానికి పాల్పడుతున్న తొర్రూరు మండలం లచ్చు తండాకు చెందిన జాటోతు విశాల్, అదే మండలం టీక్యతండాకు చెందిన జాటోత్ సునీల్, లచ్చుతాండకు చెందిన



వాంకుడోత్,కర్ణాటక రాష్ట్రం బీదర్ కామ్ తాన కు చెందిన మహమ్మద్ అమీర్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఇందులో ఒకరు పరారీలో ఉన్నట్లు చెప్పారు. కాగా వీరు బీదర్ నుంచి బెల్లం,పట్టిక తీసుకువచ్చి సారాయి తయారుచేసి నెల్లికుదురు పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నారన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, వెతికి పట్టుకొని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## క్రీడాకారులకు తోడుగా నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్..

### - ప్రభుత్వం స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలి..
### -ఎన్ఎస్సీ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ఏప్రిల్25:( విజన్ ఆంధ్ర) యువత, క్రీడాకారులు వేసవిలో చెడు అలవాట్ల బారిన పడకుండా నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆయా క్రీడాంశాల్లో ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చొరవతో

5 పేజీలో...

## అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు

- సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.
- జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరీష్..

3 పేజీలో...

# జీడిమెట్లలో విషాదం..

## –ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పరిధిలోని షాపూర్ నగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. హెచ్ఎంటీ సొసైటీ, బాలానగర్ లేన్‌లో డీసీపీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఇంట్లో ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హెచ్ఎంటీ సొసైటీ, ప్లాట్ నం. 182లో నివాసముంటున్న ఏ. సత్యనారాయణ రెడ్డి (36) అనే వ్యక్తి, శనివారం మధ్యాహ్నం సమయంలో తన గదిలో పైకప్పు రాడ్‌కు చున్నీతో ఉరి వేసుకున్నాడు. మృతుడు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ, ఖమ్మం జిల్లా వైరా మండలం గణవరం గ్రామానికి చెందినవాడని తెలిపారు.

ఈ ఘటనపై డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం 108 అంబులెన్స్ సిబ్బందిని పిలిపించగా, వారు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



తదుపరి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మోర్టరీకి తరలించి, పోస్టుమార్టం కోసం భద్రపరిచారు. ఈ విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు ఖమ్మం జిల్లాలోని వారి స్వగ్రామంలో సమాచారం అందజేశారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

2-చ్ఘుఎష్టఎవత్ం ౨ ాఘుఅఅవస ఎఎ +ఘుఅశ్రీ

## శతాధిక వృద్ధురాలు మృతి

నల్లబెల్లి, ఏప్రిల్25(విజన్ ఆంధ్ర): మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి శకుంతలమ్మ (103)శనివారం మృతి చెందారు. ఈమె భర్త గతంలోనే కాలం చేశారు. ఈమెకు నలుగురు కుమారులు, నలుగురు కూతుర్లు ఉన్నారు.



## పెద్ద శంకరంపేట్‌లో మలేరియా దినోత్సవం కార్యక్రమం

పెద్ద శంకరంపేట్:ఏప్రిల్ 25: (విజన్ ఆంధ్ర) : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా వైద్యాధికారిణి డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, స్థానికులతో కలిసి శంకరంపేట్ వీధుల్లో ర్యాలీ నిర్వహించి వ్యాధి నిర్మూలనపై చైతన్యం కల్పించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యుడు డాక్టర్ వికాస్, పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్యవైశ్యులు



నందిగామ:ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి జీవో ఇచ్చిన సందర్భంగా శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆర్యవైశ్యులు గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆగీరు రవి గుప్తా, జర్నలిస్టు సంతోష్ గుప్తా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఆర్య వైష్యులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేడు రామలింగాపురంలో గంగమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



కారేపల్లి,ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ (రామలింగాపురం) లింగం బంజర గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం ఐదు గంటలకు వేద పారాయణం గణపతి పూజ,10: 32 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి బ్రహ్మశ్రీ అను గోజు వీరభద్రచార్యులు తెలిపారు.ఈ ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ

- అభివృద్ధి ఏ తమ లక్ష్యంగా పనిచేస్తాం.
- నందిగామ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా.
- ఈ వంతెనతో తీరనున్న 10 గ్రామాల చింతలు.
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్

నందిగామ:ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర న్యూస్) : కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ ఏర్పడుతుందని,అభివృద్ధి ఏ తమ లక్ష్యం పనిచేస్తామని,నందిగామ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రం నుంచి వీర్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో 3.50 కోట్లతో హెచ్ఎండిఏ నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కావాలని అభివృద్ధి పనులను అడ్డుకోవడం అవివేకమైన చర్య అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరు అభివృద్ధి పనులు చేస్తున్నారనేది ప్రజలను గమనిస్తున్నారని చెప్పారు.ఇప్పటికే నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ వంతెనతో వీర్లపల్లి, మామిడిపల్లి, ఈదులపల్లి, శ్రీనివాసుల గూడ, మోత్కులగూడ,వెంకమ్మగూడ,చేగూర్ గ్రామాల ప్రజల చింతలు తిరుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారి రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాంగా నర్సింహులు యాదవ్,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,

మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచు లు కొమ్ము కృష్ణ,మల్లేష్,గొర్లపల్లి అశోక్, నాయకులు సుదర్శన్ గౌడ్,దేపల్లి కుమార్ గౌడ్,గోవు రవికుమార్,కావలి కృష్ణ,నిరటి రవీందర్,చంద్రశేఖర్,నవాజ్ రెడ్డి,చిందం నర్సింహులు,మాణిక్యం,సీతారాం,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్: ఏప్రిల్ 25 : (విజన్ ఆంధ్ర) పెద్ద శంకరంపేట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో శనివారం నాడు పట్టణంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయిస్తే మెరుగైన ధరలు లభిస్తాయని ఆయన తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందవచ్చు అని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించవచ్చని ఎమ్మెల్యే వివరించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట్ సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, నాయకులు రాయిని మధుసూదన్, నారా గౌడ్, మురళి పంతులు, సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, కుంట్ల రాములు, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు పెరుమాల్ గౌడ్, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, సీఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం పెద్దమనసు చాటుకుంది..

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విసారపు శ్రీపాల్ రెడ్డి..



మరిపెడ , విజన్ ఆంధ్ర : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం పెద్దమనసు చాటుకుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విసారపు శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు.మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావడంతో రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం మరోసారి పెద్దమనస్సు చాటుకుందని,

గతంలో ఆర్టీసీ కార్మికులు నెలల తరబడి విధులకు హాజరు కాకుండా ఆందోళనలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని, ఆ సమయంలో కూడా పలువురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన గుర్తుచేశారు. అప్పుడే సమస్యలు పూర్తిగా పరిష్కరించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు నేషనల్ హైవేలపై నెలల తరబడి వంటవార్పులతో నిరసనలు చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలో నిరసనలను అణిచివేయడానికి బాష్పవాయువులు, వాటర్ క్యాన్ లను ఉపయోగించారని తెలిపారు. అనంతరం కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ప్రధాని క్షమాపణ తెలుపుతూ ఆ చట్టాలను రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముందడుగు వేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వీసారపు శ్రీపాల్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- రోడ్డు దాటుతుండగా ప్రమాదం, అక్కడికక్కడే మృతి.



నందిగామ:ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర న్యూస్):రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందిగామ మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో శుక్రవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా రత్తన్ కళాన్,మహేంద్రగఢ్ జిల్లా,హర్యానా రాష్టనికి చెందిన విజయేందర్ (48) అనే వ్యక్తిని షాద్‌నగర్ నుండి కొత్తూర్ వైపు వెళ్తున్న టీఎస్-07-+దీ-6240 నంబర్ గల హోండా షైన్ మోటార్ సైకిల్ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందాడని తెలిపారు.

మృతుని కుటుంబ సభ్యులు ప్రదీప్ సింగ్, తండ్రి రాజ్‌పాల్ సింగ్ పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బైక్ రైడర్ రాకేష్ కుమార్ సిన్హా (31), వృత్తి ఏసీ వర్కర్, నివాసం కొత్తూర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత




## కుల్కచర్లలో మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ

కుల్కచర్ల, ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కుల్కచర్ల మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కుల్కచర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి వ్యాప్తి పట్ల అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ.... మన ఇంటి చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలి అని సూచించారు. కీటక జనిత వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి విజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, సూపర్వైజర్ విజయలక్ష్మి, పీహెచ్ సీ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళారీలను నమ్మి మోసపోవద్దు

## - మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి, ఏప్రిల్ 25, విజన్ ఆంధ్ర : రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. మండలంలోని బొబ్బాయిపల్లి, తిప్పారం, లకుడారం, మెదినీపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సంపత్ యాదవ్, భద్రప్ప, చింతల శిల్ప, మధు మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, రెడ్డమైన రవీందర్, శివలింగు సత్యం, మాజీ ఎంపీటీసీ ఇంద్ల కనకయ్య, కొంతం కర్ణాకర్, ఏపీఎం విజయ నిర్మల, సీసీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల ధర్నా...

బోధన్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోధన్ ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు రెండో రోజు గురువారం పట్టణంలోని డిపో ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిపో దగ్గర పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ దశరథ్, వైస్ చైర్మన్లు సంజీవ్ రెడ్డి, అనీఫ్, ఏ ఆర్ కె రెడ్డి, సుధాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సురేష్, బాబురావు, కొండల్ రావు, మోహన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్: ఏప్రిల్ 25 :(విజన్ ఆంధ్ర) పెద్ద శంకరంపేట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో శనివారం నాడు పట్టణంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయిస్తే మెరుగైన ధరలు లభిస్తాయని ఆయన తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందవచ్చు అని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించవచ్చని ఎమ్మెల్యే వివరించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట్ సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, నాయకులు రాయిని మధుసూదన్, నారా గౌడ్, మురళి పంతులు, సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, కుంట్ల రాములు, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు పెరుమాల్ గౌడ్, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, సీఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు

- సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.
- అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి:.
- జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్పర్సన్ స్నేహ శబరీష్..

మహబూబాబాద్ ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లాలో 2026-2028 సంవత్సరానికి సంబంధించిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్పర్సన్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా (447) ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డ్ అందించాలని, ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ పి. రాజేంద్ర ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సి. హెచ్ శ్రీనివాస్, ఈరగాని బిక్షం, వేముల అయోధ్య రామయ్య, నవాబ్, , షేక్ అక్రం, ఎం. మోహన్ రెడ్డి, గాడిపెల్లి శ్రీహరి, ఉమ్మగాని మధు, ఉప్పల రంగ, సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సర్పంచ్ బోడా బాలు నాయక్ ఔదార్యం

## – రూ.25 వేల విరాళం

## – ఐదేళ్లపాటు సహకారం హామీ



టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 25: టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేళ, గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా బాలు నాయక్ ఆలయ అభివృద్ధికి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణం, నిర్వహణ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటుగా రూ. 25 వేల నగదును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడా బాలు నాయక్ మాట్లాడుతూ, గ్రామంలోని ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు తాను ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని తెలిపారు. వచ్చే ఐదేళ్లపాటు ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయం నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి సర్పంచ్ అందించిన విరాళం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, యువత మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత పట్ల కూలీలందరూ జాగ్రత్తలు తీసుకోవాలి



పుట్టాపహడ్ లో కూలీలతో మాట్లాడుతున్న సర్పంచి

కుల్కచర్ల, ఎప్రిల్ 25(విజన్ ఆంధ్ర): ఎండల తీవ్రత పట్ల ఉపాధి హామీ కూలీలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని పుట్టాపహడ్ సర్పంచి అంజిలయ్య, ఉప సర్పంచి లాల్ బహదూర్ శాస్త్రి సూచించారు. కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టాపహడ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండల కారణంగా వడదెబ్బ సమస్య ఎక్కువగా ఉందన్నారు. అందుకే తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పనులను వచ్చి వారి హాజరును నమోదును చేయించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న పనులను గురించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

కారేపల్లి,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) సింగరేణి మండల పరిది లోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ (రామలింగాపురం) లింగం బంజర గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తయిన గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ తెలిపారు.కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద శనివారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఐదు గంటలకు వేద పారాయణం గణపతి పూజ,10: 32 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ పూజారి బ్రహ్మశ్రీ అనుగోజు వీరభద్రచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జనగణనపై షార్ట్ ఫిలిం చిత్రీకరణ...



పాపన్నపేట, ఏప్రిల్ 25 : త్వరలో జరగబోయే జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో మండల కేంద్రమైన పాపన్నపేటలో షార్ట్ ఫిలిం చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి పాపన్నపేట తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ దర్శకత్వం వహించగా వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చిత్రీకరించారు. ముఖ్యంగా జనగణన లో తమ వివరాలు అందిస్తే, ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాల నుండి తమ పేర్లు ఎక్కడ తొలగిస్తారో అన్న అపోహ నుండి ప్రజలను దూరం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించారు, కెమెరామెన్ గా శ్రీకాంత్ ,ఎడిటర్ గా సంకీర్తన్ వ్యవహరించారు. అంతేకాకుండా జనగణన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, జన గణన కోసం తమ ఇండ్లకు వచ్చి ఎన్యూమరేటర్లకు సహకరించాల్సిందిగా వారు సూచించారు. ఫీల్డ్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి , రమణ ,భట్టు నాగరాజు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాలరాజు ,పంతుల రాజు ,,భూషణం , కే వి ఆర్ నాయుడు,దుర్గా ప్రసాద్ ,బాల మల్లేష్ , ఎల్లం, మంగ నర్సింలు , వీరేశం, సాయి సిరి, దత్తు రెడ్డి ,వేణు,సంతోష్ ,మోహన్ రావు,సుమలత , శ్రావణి, కరుణ తదితరు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

## దోమలను నివారిద్దాం -- మలేరియాను తరిమికొడదాం

టేకులపల్లి, ఏప్రిల్ 25: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రాందాస్ ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండలంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ నేతృత్వంలో ముత్యాలపాడు క్రాస్ రోడ్డులో అవగాహన ర్యాలీ మరియు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మలేరియా అనేది దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, ముఖ్యంగా వర్షాకాలంలో మరియు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి అధికంగా ఉంటుందని తెలిపారు. సమయానికి గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే మలేరియాను పూర్తిగా నియంత్రించవచ్చని స్పష్టం చేశారు.మలేరియా లక్షణాలుగా జ్వరం, వణుకు, చెమటలు పట్టడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి ఉచిత రక్తపరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. రాత్రి సమయంలో దోమతెరలు వినియోగించడం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం



మలేరియా నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని, ప్రజల సహకారం ఉంటే 2030 నాటికి మలేరియా రహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మలేరియాను అంతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ ఈరోజు నుంచే కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాస్ రావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మలేరియా నోడల్ ఆఫీసర్ నాగుబండి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు చందన, శైలజ, హారిక, రుక్సానా, ధరణి, ఇంద్రజ, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సింగరేణి నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలు..!

### తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ జిల్లపిల్లి స్వరూప

చెల్లంపల్లి, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు కొనసాగుతున్నాయని మాజీ సర్పంచ్ జిల్లపిల్లి స్వరూప, ఆరోపించారు. ఈ మేరకు ఆమె తహసీల్దార్ (ఎంఆర్వో)కు ఫిర్యాదు చేశారు.

ఆమె తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెం.60లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి, అలాగే సింగరేణి ఆధ్వర్యంలోని 6 డిప్ మైన్ పరిధిలో సుమారు 10 ఎకరాల భూమి ఉందన్నారు. ప్రస్తుతం ఈ భూములను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, ప్లాట్లుగా విభజించి లక్షల రూపాయలకు అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.

ఈ అంశంపై గతంలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించి భూమిని సీజ్ చేసినప్పటికీ, మళ్లీ అదే భూమిలో నిర్మాణాలు కొనసాగుతున్నాయని



తెలిపారు.

ఇంకా 68 డిప్ సింగరేణి భూమిలో కూడా కబ్జాదారులు రెడీమేడ్ కాంపౌండ్ నిర్మించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

ఈ విషయమై ఫోటోలతో సహా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్న స్వరూప, వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అధికారులను కోరారు. లేని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాల, సీసీఎల్ఏ కార్యాలయాలను ఆశ్రయిస్తామనిజిల్లపిల్లి స్వరూప, వెంకట స్వామి పేర్కొన్నారు.

# పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలి

### - గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
### - వైరా సమావేశానికి తరలి వెళ్లిన గేట్ కారేపల్లి నేతలు

కారేపల్లి,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని గేట్ కారేపల్లి కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు అన్నారు.వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన శనివారం విస్తృతస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి గేట్ కారేపల్లి పంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ప్రధానంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతం గ్రామ స్థాయిలో కార్యకలాపాల విస్తరణ ప్రజలకు మరింత చేరువ కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే నేతలతో విస్తృతంగా చర్చించారు.పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలకు



సంబంధించి అమలవుతున్న పథకాలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు.స్థానిక సంస్థలకు సంబంధించి ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించేలా ఐక్యతతో కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు గుడిపూడి నర్సయ్య,బానోత్ నరేందర్,జక్కుల కుమార్,చెరుకూరి రామారావు,షేక్ హాజిమియా, చెరుకూరి కృష్ణమూర్తి,కంటగాని కమలాకర్, సామినేని తిరుపతి రావు,పొట్లకాయల మహేష్, వల్లభనేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ గేట్ వద్ద అండర్‌పాస్‌కై వినతి



చేవెళ్ల,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): ఖానాపూర్ గేట్ ఇంద్రా రెడ్డి నగర్ చౌరస్తా వద్ద అండర్‌పాస్ నిర్మాణం అవసరమని చేవెళ్ల మండలం నాంచేరి గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బిజెపి సీనియర్ నాయకులు సామ మాణిక్య రెడ్డి సమక్షంలో శనివారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ... రహదారి రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు తరచూ జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్‌పాస్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రయాణికులకు సౌలభ్యం కలుగుతుందని వివరించారు. ప్రజల తరఫున సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్థానికుల అభ్యర్థనను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చిస్తానని తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోటూరి జయశంకర్ గౌడ్, శ్రీను, సాయిరాం గౌడ్, శ్రావణ్, రాజలింగం గౌడ్, హర్షవర్ధన్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం

## - సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా



దౌల్తాబాద్,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిమాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం సమాజానికి గౌరవాన్ని పెంచే చారిత్రక నిర్ణయమని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా, శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్ యజమాని గంప సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వాసవి మాత సేవా సిద్ధాంతం సమాజానికి మార్గదర్శకమన్నారు. వాసవి మాత ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించి అహింసా మార్గాన్ని అనుసరించి సమాజంలో శాంతి, సమానత్వం, ధర్మబోధలను వ్యాప్తి చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె త్యాగం, సేవా భావం, ధార్మిక నిబద్ధత తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ద్వారా ఆర్యవైశ్య సమాజానికి ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు లభించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వాసవి జయంతి వేడుకలు మరింత వైభవంగా, ఘనంగా జరగనున్నాయని పేర్కొన్నారు. యువతకు సాంస్కృతిక ప్రేరణ ఈ నిర్ణయం యువతలో సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యం, సేవా భావం పెంపొందించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ వాసవి మాత ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సాహిత్య సాంస్కృతిక జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

## - అనంత సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి కమలేష్

చేవెళ్ల,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): సాహిత్య సాంస్కృతిక జాతీయ సదస్సును విజయవంతం చేయాలని అనంత సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి కమలేష్ కోరారు. శనివారం వారు చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... భక్తి సంకీర్తనలతో తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందిన రాకమచర్ల వెంకటదాసు జీవితం, సాహిత్యంపై తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నేడు (ఆదివారం) ఉదయం 8:30 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభ వేడుకలో రాకమచర్ల వెంకటదాసు సంకీర్తనలు వినిపించనున్నట్లు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, అకాడమీ కార్యదర్శి ఎన్.బాలాచారి పాల్గొననున్నట్లు వివరించారు. సాహితీవేత్తలు పరిశోధన పత్రాలు సమర్పించనున్నారని, వాటిని సంకలనంగా విడుదల చేయనున్నట్లు




తెలిపారు. సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. రాకమచర్ల పీఠాధిపతి వెంకట దాచార్యులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని అన్నారు. చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, పరిగి, శంకర్‌పల్లి ప్రాంతాల నుంచి కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. జిల్లాల వ్యాప్తంగా భజనపరులు, కోలు కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా మంత్రి శ్రీధర్ బాబు:

## - తాడిచెర్ల గ్రామానికి చెందిన బద్రి శశిధర్ కు రూ. 2 లక్షల ఎల్ఓసి మంజూరు

మల్హర్, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : మానవత్వమే మతంలా భావించి, ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు, నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం అండగా నిలుస్తున్నారు. తాజాగా, మంథని నియోజకవర్గం మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన బద్రి శశిధర్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2,00,000 రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని మంజూరు చేయించారు. బద్రి శశిధర్ ప్రస్తుతం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ (బీ×మీ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కోసం బాధితుడు మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా వెంటనే స్పందించి ఈ సహాయాన్ని అందించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు మంజూరైన ఈ ఎల్ఓసి చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో పెద్ద మనసుతో స్పందించి ప్రాణదాతగా నిలిచిన మంత్రికి శశిధర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడాకారులకు తోడుగా నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్..

నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కేవలం పోలీసులే కాకుండా సేవా భావం కలిగిన ప్రముఖులను కౌన్సిల్లో చోటు కల్పించి ముందుకు సాగడం మంచి పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడాంశాల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. నిజామాబాద్ లో సింథటిక్ ట్రాక్ తో కూడిన స్టేడియం నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. గత సంవత్సరమే హామీ ఇచ్చినా ..ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. స్టేడియం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అందేలా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. శిక్షకులు లేకున్నా, పూర్తి సౌకర్యాలతో స్టేడియం లేకున్నా అనేక క్రీడాంశాల్లో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మేయర్ ఉమారాణి, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అడిషనల్ డిసిపి శుభం ప్రకాష్, కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కవిత రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రజనీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు: డీలర్లకు హెచ్చరికలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : నకిలీ, అనధికార విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖలు కలసి కట్టుదిట్టమైన చర్యలకు సిద్ధమయ్యాయి. బెల్లంపల్లి మండల పరిధిలోని శ్రేయస్ బంక్వెట్ హాల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ఏడీ అగ్రికల్చర్ రాజానరేందర్ మాట్లాడుతూ, లైసెన్స్ పొందిన డీలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల దందాలో భాగస్వాములు కావొద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

డీసీపీ మంచిర్యాల భాస్కర్ మాట్లాడుతూ, అనుమతి లేని పత్తి విత్తనాల అమ్మకం, కొనుగోలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించి విత్తన నిల్వలను



తనిఖీ చేస్తామని తెలిపారు. నకిలీ విత్తనాల దందాలో ఉన్న వారిని ఉ పేక్షించబోమని, సమాచారం అందించాలని కోరారు. అనుమతి లేని గ్లైసిల్ విత్తనాల కొనుగోలు కూడా నేరమని రైతులను అప్రమత్తం చేశారు. బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ మాట్లాడుతూ, నకిలీ పత్తి విత్తనాల నియంత్రణలో డీలర్ల సహకారం కీలకమని చెప్పారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నిఘా పెంచాలని సూచించారు. చెన్నూర్ ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, గ్లైఫోసేట్, పారాక్వాట్ వంటి కలుపు నివారణ మందుల వినియోగం రైతుల ఆరోగ్యానికి, నేల సారానికి హానికరమని తెలిపారు. వీటి వినియోగాన్ని నివారించాలని రైతులకు సూచించారు.

వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, నకిలీ విత్తనాల వల్ల రైతులకు కలిగే నష్టాలు ఏమిటి అనే అంశాలపై వివరించారు. నకిలీ విత్తనాల విక్రయం చట్టరీత్యా శిక్షార్హమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, డీలర్లు, మందమర్రి ఏడీఏ, ఏఓ, ఏఈఓలు పాల్గొన్నారు.

## క్షణాల్లో ఫేస్ స్కానింగ్......
## ఉపాధి హామీలో వినూత్నం....



విజన్ ఆంధ్ర స్పెషల్ స్టోరీ

అందోల్ ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ముఖ గుర్తింపు ఫేస్ స్కానింగ్ విధానంలో హాజరు నమోదును తప్పనిసరిగా చేసింది.మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముప్పారం గ్రామంలో ముప్పదేవుని చెరువు కింద ఆయకట్టుకు పారె నీటి కాలువ పనులు చేపడుతున్నారు.ఈపనులకు వచ్చి ఉపాధి కూలీలకు ముందుగా రెండు వారాలు సాంకేతిక ఇబ్బందులతో పాటు ముఖ గుర్తింపు సమస్యలు ఎదురయ్యాయి.ఈ సమస్యలను అధిగమించడానికి క్షేత్ర సహాయకురాలు వినూత్నంగా ఆలోచించి పని ప్రదేశంలో రెండు కర్రలకు తెల్లటి పరదాను అమర్చి ఎదురుగా గొడుగు నీడలో ట్రైపాడ్ సిస్టంతో ఫేస్ స్కానింగ్ చేస్తుండగా ఉపాధి కూలీలు క్యాట్ వాక్ చేస్తూ కనురెప్పలు మూసి, తెరుస్తూ, ఉండగా క్షణాల్లో ఫేస్ స్కానింగ్ అవుతూ హాజరు నమోదు చేసుకుంటున్నారు.ఫేస్ స్కానింగ్ చేసే క్రమంలో కొందరి కూలీలకు హాజరు నమోదు కాకపోవడంతో ముఖానికి తెల్లటి పౌడర్ అందుకొని ఫేస్ స్కానింగ్ చేసుకోవడంతో సులభంగా ఆన్లైన్లో అప్లోడ్ అవుతూ హాజరు నమోదు చేసుకుంటున్నారు.

**ముఖానికి పౌడర్ అద్దుకొని.....**

ఉపాధి హామీ పనుల్లో హాజరు నమోదుకు ఫేస్ స్కానింగ్ చేసే క్రమంలో హాజరు నమోదు కాకపోవడంతో ముప్పారం తాండకు చెందిన ఉపాధి కూలీ రాఘవులు ముఖానికి పౌడర్ అద్దుకొని ఫేస్ స్కానింగ్, ముఖ గుర్తింపు చేసుకోవడంతో క్షణాల్లో ఆన్లైన్లో అప్లోడ్ అయ్యి హాజరు నమోదు అయ్యింది.

## చౌటకూర్ లో ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



చౌటకూర్ ఏప్రిల్ 25 ( విజన్ ఆంధ్ర) :-మండల కేంద్రమైన చౌటకూర్ లోని వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నాలుగవ వార్షికోత్సవం శనివారం ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవ వేడుకల నిర్వహణతో గ్రామంలో పండుగ శోభ సంతరిచుకోనున్నది. ఉదయం గో పూజ, గణపతి పూజ, ఆవాహిత దేవత పూజలు, లక్ష్మీ గణపతి హవనమ చేపట్టారు. గోడ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్నం సమయంలో డోలు వాయిద్యాలతో చప్పుడుతో సమీపంలోని మంజీరా నదికి తరలివెళ్లారు. నదిలో అమ్మవారికి గంగా తెప్పోత్సవం గంగామాతకు ప్రత్యేక పూజలు చేశారు.అక్కడే సహపంక్తి భోజనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## పెద్ద శంకరంపేటలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

పెద్ద శంకరంపేట్: ఏప్రిల్ 25:(విజన్ ఆంధ్ర) : పెద్ద శంకరంపేట పట్టణంలోని శ్రీ గోదా సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణల నడుమ, శాస్త్రోక్త విధానంలో కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయం ఆవరణం పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.భక్తులు తెల్లవారుజామున నుంచే ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ధర్మకర్త విగ్రం మంజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులుహాజరయ్యారు.కళ్యాణ మహోత్సవం అనంతరం



భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు..

## జనగణనకు కొత్త విధానం

### సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఈనెల 26నుండి ప్రారంభం

### తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న

బెల్లంపల్లి ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : జనగణన--2027ను వేగవంతంగా, తప్పుల్లేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం . ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకునేలా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న వెల్లడించారు.

ఈ ప్రక్రియ ఈనెల 26 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు అందుబాటులో ఉండనుంది. అధికారిక పోర్టల్లో రిజిస్టర్ అయిన పౌరులు తమ కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. నమోదు అనంతరం ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఎస్ఈ (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) ఐడీ జనరేట్ అవుతుంది.



తదుపరి జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడీని చూపిస్తే, వారు వివరాలను ధృవీకరించి ఫైనల్గా నమోదు చేస్తారని అధికారులు తెలిపారు. ఈ విధానం ద్వారా డేటా సేకరణ వేగవంతం కావడంతో పాటు, తప్పులు తగ్గే అవకాశం ఉందన్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు. ఈ విధానం వల్ల ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లే సమయంలో సమయం ఆదా అవుతుందని, నమోదు వివరాలు మరింత కచ్చితంగా ఉంటాయని పేర్కొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా 'జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

### - గ్రామ సిబ్బందిని ఘన సన్మానించిన.. సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ సిబ్బందిని, అధికారులను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం లతో పాటు ఇతర పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ కొండ రాజమ్మ శాలువాలు కప్పి, మెమెంటోలను అందజేసి వారి సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సిబ్బంది వెన్నెముక లాంటి వారని, అంకితభావంతో పనిచేస్తున్న వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న కార్యదర్శి మరియు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఏఎన్ఎంల కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో



వార్డు సభ్యులు ఎడ్ల మధు, వేల్పుల సారమ్మ, లకావత్ లక్ష్మి, పంతకాని శశి, కుంభం శ్యామల, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, యూత్ అధ్యక్షులు లకావత్ రాజేందర్, బూత్ అధ్యక్షులు వేల్పుల మహేందర్, హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు పర్వతాల లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ మమత, గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు కృషితోనే అటవీ అనుమతులు

### - బీఆర్ఎస్ నాయకుల పాలాభిషేకాలు హాస్యాస్పదం

మల్హర్, ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : తాడిచెర్ల నుండి కిషన్ రావుపల్లి మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే అటవీ ప్రాంత రహదారి నిర్మాణ అనుమతుల విషయంలో బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని మల్హర్ రావు మండల కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో విమర్శించారు.

గత 2018 నుండి 2023 వరకు శ్రీధర్ బాబు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, ఈ ప్రాంత ప్రజల కష్టాలను గుర్తించి అప్పటి అటవీ శాఖ మంత్రి మరియు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి రోడ్డుకు అవసరమైన ప్రాథమిక అనుమతులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు గారు ప్రత్యేక చొరవ తీసుకుని 'స్టేజ్-2' అటవీ



అనుమతులను మంజూరు చేయించి, రోడ్డు పనులను అధికారికంగా ప్రారంభించారని తెలిపారు.కానీ, గతంలో ఇదే రహదారి గురించి మాట్లాడుతూ.. "శ్రీధర్ బాబు స్టేజ్-2 అనుమతులు తీసుకురాలేదు" అని విమర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీ నాయకుడే అనుమతులు రాలేదని అప్పట్లో విమర్శించినప్పుడు, ఇప్పుడు అదే రోడ్డు విషయంలో ఆయనకు పాలాభిషేకం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇది మీ ద్వంద్వ నీతికి మరియు విజ్ఞతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. ప్రజల కోసం కష్టపడి అనుమతులు తెచ్చిన మంత్రి శ్రీధర్ బాబు కీర్తిని తక్కువ చేసేందుకు బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఇలాంటి పాలాభిషేక డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలను మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, సర్పంచ్ బండారి నర్సింగం, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ అడ్డూరి శివ, వార్డ సభ్యులు తాటికొండ కేశవచారి, జంబోజు సంధ్యరాణి రవీందర్, బియ్యని రాజమౌళి, బొంతల రవి, గోవర్ధన్, కుమార్, కిషన్ నాయక్, వెంకటస్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులకు టోపీల పంపిణీ



నిజామాబాద్ ఏప్రిల్ 25:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మంచాల జ్ఞానేందర్ గుప్త మాట్లాడుతూ ఎండల్లో సైతం విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టోపీలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని ఇక మీదట సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్లో టోపీలను పంపిణీ చేసినందుకు మంచాల జ్ఞానేందర్ కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజు, టోపీల పంపిణీకి సహకారమందించిన ప్రెస్ క్లబ్ పూర్వాద్యక్షులు చింతల గంగాదాస్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లుకొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

విజన్ ఆంధ్ర హత్నూర : నర్సాపూర్ నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని సిరిపురం తదితర గ్రామాలలోహత్నూర మండల కేంద్రంలో శనివారం నాడు ఐకెపి కొనుగోలు కేంద్రాలను నర్సాపూర్ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐకెపి సెంటర్ ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీతాసిల్దార్ నరేందర్రావుఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు మాజీ జెడ్పిటిసిలు కోపరేట్ డైరెక్టర్లు పాల్గొన్నారు



## దేగాంలో మహిళా సంఘ భవనం ప్రారంభం

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



భైంసా :ఏప్రిల్ 25:విజన్ ఆంధ్ర : భైంసా మండలం, దేగాం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ప్రారంభించారు. మహిళా సాధికారత, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించాలని, అందుకు ప్రోత్సాహం అవసరమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఇటీవల భైంసా మండలం, దేగాం గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళా సంఘ భవనాల నిర్మాణం జరుగుతోందని, ఈ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమకూర్చిందని ఎమ్మెల్యే తెలిపారు. భైంసా మండలానికి 40కి పైగా ఇలాంటి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దేగాం గ్రామంలో మహిళా సంఘ భవనం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవం చేసుకోవడం పట్ల సర్పంచ్ సుష్మారెడ్డి, అధికారుల పనితీరును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని దశలవారీగా పరిష్కరించి, గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సిరాల ప్రాజెక్ట్ ద్వారా దేగాం ఆయకట్టుకు సాగునీరు అందించాలనే గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందిస్తూ, కొన్ని చోట్ల కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని, రూ. 50 లక్షల నిధులతో కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, 28 ప్యాకేజీలు పూర్తయితే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు ఘన స్వాగతం పలికిన డిఎంహెచ్ఓ

నిజామాబాద్ ఏప్రిల్25:( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖకు చెందిన డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్రనాయక్ గారు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శ్రీ బి రాజశ్రీ మేడం ఘనంగా స్వాగతం పలికి తన ఛాంబర్ లో సన్మానించారు ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ బి. రవీంద్ర నాయక్ గారు జిల్లా ఉపా వైద్యాధికారులు మరియు ప్రోగ్రాం అధికారులను జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం, జాతీయ లెప్రసీ నియంత్రణ కార్యక్రమం, నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్, జీవనశైలి వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. వైద్య ఉద్యోగులు అందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహిస్తే ప్రజల వద్ద నుండి గౌరవం లభిస్తుందన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు మరియు పాముకాటు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పీ హెచ్సీ అవసరాలకు అనుగుణంగా మందులను ఫార్మసిస్టులు ఈ ఔసిధిలో నమోదు చేయాలని తద్వారా మందులు సరఫరా అవుతాయన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల నుండి వ్యాధిగ్రస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు సామాజిక ఆరోగ్య కేంద్రాల నుండి ఏరియా ఆసుపత్రులకు ఏరియా ఆసుపత్రి నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు పేషెంట్లను రిఫర్ చేసినప్పుడే అన్నిస్థాయిలో వైద్య సేవలు సంపూర్తిగా అందించినట్టు



అవుతుందన్నారు. డివిజన్లో వారీగా ఆరోగ్య కేంద్రాల జనాభా ఆధారంగా ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాల వారిగా నూతన పి హెచ్సి లు, సి హెచ్సి లు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మానవ వనరులు, బిల్డింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మరమ్మతుల వివరాలు, మొదలగు అవసరాలను గుర్తించి ప్రణాళిక బద్ధంగా ప్రపోజల్స్ను పంపితే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిటిసి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్ ,డాక్టర్ సమత, డాక్టర్ సికిందర్ నాయక్, పాలనాధికారి సుమంత్ కుమార్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ రాకేష్ , డాక్టర్ వెంకటేష్ , డాక్టర్ సుప్రియ,డాక్టర్ శిఖరా, డాక్టర్ శ్రావ్య, ఓ ఎస్ డి శ్రీకాంత్ ,పీఎంఓ రూప, డి హెచ్ ఈ ఘనపూర్ వెంకటేశ్వర్లు, క్వాలిటీ మేనేజర్ రాము, డి ఎ వో సందీప్, డి ఈ ఐ సి మేనేజర్ సచిన్, నాగరాజు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల బాలికకు 7 నెలల గర్భం:

## అబార్షన్ హక[illegible] సంచలన తీర్పు!



న్యూఢిల్లీ (విజన్ ఆంధ్ర) 25 ఏప్రిల్ : గర్భం దాల్చడం, బిడ్డకు జన్మనివ్వడం అనేది ఒక మహిళ వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించింది. ఆమె ఇష్టానికి విరుద్ధంగా గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేసే హక్కు ఏ కోర్టుకూ లేదు" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏడు నెలల గర్భాన్ని తొలగించుకునేందుకు 15 ఏళ్ల బాలికకు అనుమతినిస్తూ న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

ఈ కేసులో 15 ఏళ్ల బాలిక తన గర్భాన్ని కొనసాగించడం ఇష్టం లేక ఇప్పటికే రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ధర్మాసనం.. "ఇష్టం లేని గర్భాన్ని మోయమని బలవంతం చేయడం అంటే రాజ్యాంగంలోని 21వ అధికరణ (జీవించే హక్కు)ను ఉల్లంఘించడమే" అని తేల్చిచెప్పింది. గర్భం కొనసాగించడం వల్ల ఆ బాలిక మానసిక ఆరోగ్యం, విద్య, సామాజిక భవిష్యత్తు దెబ్బతింటాయని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

**దత్తత పరిష్కారం కాదు!**

ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్, ఏడు నెలల దశలో గర్భ[illegible] చేస్తామని సూచించారు. అయితే దీనిపై జస్టిస్ నాగరత్న ఘాటుగా స్పందించారు. "బిడ్డను దత్తత ఇవ్వవచ్చు అనే కారణంతో ఒక మైనర్‌ను బిడ్డకు జన్మనివ్వమని ఎలా నిర్బంధిస్తారు? ఇక్కడ గర్భిణి ఇష్టానికే ప్రాధాన్యత ఇవ్వాలి. పుట్టబోయే బిడ్డ కంటే ఆమె సంక్షేమమే మాకు ముఖ్యం" అని స్పష్టం చేశారు.

**అక్రమ కేంద్రాలకు వెళ్లే ప్రమాదం!**

ఒకవేళ కోర్టులు అబార్షన్ కు అనుమతి నిరాకరిస్తే, మహిళలు లేదా మైనర్లు ప్రాణాలకు తెగించి చట్టవిరుద్ధంగా నడిచే అక్రమ అబార్షన్ కేంద్రాలను ఆశ్రయిస్తారని ధర్మాసనం హెచ్చరించింది. దీనివల్ల వారి ప్రాణాలకు మరింత ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. రహస్య పద్ధతుల ద్వారా గర్భవిచ్ఛిత్తికి పాల్పడి శాశ్వత హాని చేసుకునే అవకాశం ఉందని న్యాయస్థానం గుర్తుచేసింది.

**తీర్పులోని ముఖ్యాంశాలు..**

గర్భం తొలగించడం వల్ల ఉండే వైద్యపరమైన రిస్కుల కంటే, బాధితురాలి మానసిక వేదనకే కోర్టు ప్రాధాన్యత ఇచ్చింది. ఢిల్లీలోని ఎయిమ్స్ (ఎ××మీ) ఆసుపత్రిలో అన్ని వైద్య జాగ్రత్తలతో ఈ ప్రక్రియను నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. ఒకరి శరీరంపై నిర్ణయం తీసుకునే పూర్తి స్వయంప్రతిపత్తి సదరు వ్యక్తికే ఉంటుందని, అసంబద్ధమైన ఆంక్షలతో దాన్ని అడ్డుకోలేమని ధర్మాసనం వివరించింది.

ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు మహిళల ఆత్మగౌరవానికి, వారి శరీరాల మీద వారికి ఉన్న హక్కుకు అత్యున్నత రక్షణ కల్పించింది. ముఖ్యంగా మైనర్ల విషయంలో కోర్టులు సానుభూతితో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది.

## జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలి:

**- ఎన్యుమరేటర్లకు దిశానిర్దేశం చేసిన తహసిల్దార్: పురుషోత్తం**




మర్పల్లి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా మర్పల్లి మండల కేంద్రంలో రెండో విడత శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా శిబిరానికి మండల తహసీల్దార్ పురుషోత్తం హాజరై, ఎన్యుమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి జనగణన గణాంకాలు ఎంతో కీలకమని, ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని, ఎవరూ జాబితాలో మిగిలిపోకుండా చూడాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్ళినప్పుడు ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ సమాచారం సేకరించాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేసేటప్పుడు సాంకేతిక పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాల నీ సర్వే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాల నీ కోరారు. రెండో విడతలో భాగంగా సేకరించాల్సిన అంశాలపై ఎన్యుమరేటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఎన్యుమరేటర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈత పేరుతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు: ఎస్సై రాజు

భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : వేసవి కాలంలో పిల్లలు ఈత పేరుతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ముల్కనూర్ ఎస్సై రాజు మండల ప్రజలకు సూచించారు. వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు చెరువులు, కుంటల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చెరువులు, కుంటల లోతును అంచనా వేయకుండా ఈతకు దిగకూడదని, తగిన భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,నివారణ కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై రాజు వివరించారు.

## చౌట్కూర్, మండలాల్లో ఎం పి పి కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం

**- మంత్రి దామోదర్ రాజానర్సింహా కృషితో రూ. 190 లక్షలు మంజూరు!**

చౌటకూర్ ఏప్రిల్ 25( విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరో ముఖ్య నిర్ణయం తీసుకుంది. చుట్టు పక్కల ప్రాంతలైన ప్రాంతాలైన చౌట్కూర్, మండలాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం పి పి కార్యాలయ భవనాల నిర్మాణానికి అధికారిక ఆమోదం ఇచ్చింది. మండలాలకు మొత్తం రూ. 190 లక్షల నిధులు మంజూరు చేయబడ్డాయి. ఈ కీలక అభివృద్ధి కార్యక్రమానికి బి సి వెల్ఫేర్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా అల్పాధిని కృషి కీలకం అని స్థానిక నాయకులు పేర్కొన్నారు.మంత్రి దామోదర్ రాజానర్సింహా నిరంతర కృషి, ప్రజల అభ్యర్థనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ప్రయత్నాల ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది. చౌట్కూర్ మండలంలో ఎం పి పి కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 190 లక్షలు, మండలంలో మరో రూ. 190 లక్షలు కేటాయించబడ్డాయి. ఈ భవనాలు పూర్తయితే, గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది. ప్రజలకు సమీపంలోనే ప్రభుత్వ సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయి.

స్థానికంగా ఈ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "మంత్రి కృషితో మా ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఎం పి పి కార్యాలయాలు ఏర్పడితే గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలు వేగంగా అమలవుతాయి" అని చౌట్కూర్ మండల గ్రామ పంచాయతీ అధ్యక్షులు తెలిపారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సౌకర్యాలను బలోపేతం చేసి, ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారాలు కల్పించే కీలక దశ అవుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఈ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలపై ఇచ్చిన ప్రాధాన్యతను మరింత స్పష్టం చేస్తోంది. చౌట్కూర్, మండలాల ప్రజలు మంత్రి దామోదర్ రాజానర్సింహా అభినందిస్తూ, భవన నిర్మాణం త్వరగా ప్రారంభమైనట్లు కోరారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమము

కడప, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) శనివారం ఖావీఖ ఆఫీస్ నందు మూడవ విడత చివరి రోజున పోరుమామిళ్ల, కలసపాడు, గాజుఖీ, దీ.కోడూరు, బి. మఠం బద్వేల్, ముద్దనూరు మండలాలు సంబంధించిన సిబ్బందికి చివరి రోజు శిక్షణా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం రావు మాట్లాడుతూ రాబోవు కరువు నివారణ కోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐసిఆర్పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికి సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువును ఎదుర్కొందుకు పంటలు ప్లాన్ చేసుకొని సోయింగ్ చేయాలి అని సూచనలు ఇచ్చారు అలాగే జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి గాఎ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విభాగంలో ఐసీఆర్పీలకు ఈ శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. అలాగే



క్యాడర్ సొంత పొలాల స్టేటస్ అడిగి తీసుకోవడం జరిగినది. 365రోజులు భూమిని ఏవిధంగా పచ్చదనం తో కప్పి ఉంచాలి అని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలనితెలియజేసారు.

ఈ కార్యక్రమం లోౕ భరత్ కుమార్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జలధార కార్యక్రమాన్ని చక్కటి ప్రణాళికతో అమలు చేయాలి

**- మండల స్థాయి బృందాలు సమన్వయంతో ఉత్సాహం గా పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల భాగస్వాములతో జలధార కార్యక్రమాల ప్రణాళికలను మరింత ప్రాధాన్యతతో పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి నోడల్ అధికారులు,మండల స్థాయి బృందాల అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి 'జలధార జల హారతి, నీటి భద్రత- అమలు ప్రణాళిక పై అన్ని మండలాల నోడల్ అధికారులు,ఎంపిడిఓ లు,ఇరిగేషన్,డ్వామా అధికారులు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం,నీటి వనరులు సంరక్షణ,సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో అవసరాలను గుర్తించాలన్నారు.అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు,వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం,వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మే 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు గ్రామాల వారీ గా వారి పరిధి లోని చెరువుల్లో వారి సొంత అవసరాలకు మట్టిని తోలుకోవచ్చని,



కమర్షియల్ గా కాకుండా వారి సొంత అవసరాలకు మట్టిని తోలు కోవచ్చునని తెలియజేసారు. ఈ విషయంలో గ్రామస్థులు వాణిజ్య అవసరాలకు కాకుండా కేవలం వారి సొంత అవసరాలు అంటే పొలాలకు మట్టి తోలడం, ఇంటి నిర్మాణం కోసం, గ్రామంలో అభివృద్ధి అవసరాలకు, ఇంటి పరిసరాల పనుల కోసం చెరువుల నుండి ఉచితంగా మట్టిని తోలుకోవచ్చన్నారు. కాగా ఈ ప్రక్రియలో గ్రామస్థులు సొంత అవసరాల కోసం, వారి సొంత ఖర్చుతోనే ఇరిగేషన్ అధికారులు సూచించిన డీసిల్టేషన్ నిబంధనల మేరకు.మట్టి లెవెల్స్ ప్రకారం తవ్వుకోవచ్చన్నారు.

సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం,కాలువల పూడిక తీత,లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లో చెక్ డ్యాములు,రోడ్డు పక్కన ఉన్న కాల్వల డైవర్షన్ వంటి పనులు చేసి ఉంటే గుర్తించి.. క్లియర్ చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పనులనుప్రతిపాదించాలన్నారు.పనుల గుర్తింపు,పనుల నిర్వహణ కు సంబంధించి జేసీబీలు,ఇతర సాంకేతిక పరికరాల అవసరాల నివేదికలను ఇవ్వాలన్నారు. గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు,కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు,కాలువల అను సంధానం,భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం స్లూయిజ్ కాల్వల రిపేరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కాన్సెప్ట్ ట్యాంక్ లు,తాత్కాలికంగా మళ్లింపు చేసిన కాలువలను గుర్తించి రిస్టోర్ చేయాలన్నారు.ఈ పనుల్లో ప్రజలు ముఖంగా మహిళా రైతులు,డ్వాక్రా మహిళలు భాగస్వామ్యంతో పనులను వేగవంతంగా, నాణ్యతగా చేపట్టాలన్నారు. జలవనరుల శాఖ,అటవీ శాఖ,పంచాయతీ రాజ్, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖలు,డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశ గా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమీక్షా సమావేశం లో డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్, గ్రౌండ్ వాటర్.డిడి మురళీధర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తన హత్య కేసులో నిందితుడు వెంకటేష్ అరెస్ట్



మైదుకూరు, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) గడచిన కొన్ని రోజుల క్రితం ఖాజీపేట గ్రామానికి చెందిన కీర్తన హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించిన సంగతి తెలిసిందే, ఆ కేసులో నిందితుడు అయిన వెంకటేష్ ఈనెల 10వ తేదీన కాజీపేట అగ్రహారంలో రామ కీర్తన గొంతుకోసి హత్య చేశాడు వెంకటేశును పోలీసులు అదుపులోకి తీసుక పోతుండగా నిందితుడు అప్పుడు పోలీసులపై తిరగబడి వారిపై దాడి చేస్తుండగా అతనిపై కాల్పులు జలపడం జరిగింది అని అత నికి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందించామని అనంతరం కోలుకున్న తర్వాత నేడు డిశ్చార్జి చేయడం జరిగిందనీ మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు పోలీసులపై దాడి హత్య కేసులో పిటి వారెంట్ ద్వారా కోర్టుకు హాజరు పరిసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ముధోల్ :ఏప్రిల్ 25:విజన్ ఆంధ్ర : ముధోల్::ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో99డేస్ టీబి ముక్త్ అభియాన్‌లో భాగంగా ఎక్స్రే ద్వారా రోగులకు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాతి, ఎక్స్ రే తదితర పరీక్షలను నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భా గంగా రోగులకు చికిత్సలను చేశా రు. రోజురోజు ఎండ తీవ్రత ఎక్కు వగా ఉండటంవల్ల ప్రజలు బయ టకు వెళ్లకూడదని, అత్యవసరాలు మాత్రమే బయటకు వెళ్లాలని సూ చించారు. ఏమైనా జ్వరాలు విరోచ నాలు కలిగితే వైద్యులను సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ సావిత్రి, మాజీ ఎంపీటీసీ సునీత, టీబీ సూపర్వైజర్ లాలయ్య,ఎక్స్ రే టెక్నీషియన్ ముఖీద్, సెక్రటరీ గంగాధర్, ఆశవర్కర్లు లలిత లక్ష్మి తో తదిత రులు పాల్గొన్నారు.



# బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా...

బోధన్, ఏప్రిల్25 (విజన్ ఆంధ్ర) : ఎండలు మండిపోతున్నందున మున్సిపల్ కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలని, పారిశు ధ్యరంగంలో పనిచేసే కార్మికులకు పనిముట్లను ఇవ్వాలని, కార్మికులకు రావలసిన పిఆర్సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని మరణించిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల వారసులని పనిలోకి తీసుకోవాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు బి.మల్లేష్ మాట్లాడుతూ ఉ ష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య రంగంలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉదయం 5 గంటల నుండి 11:00 గంటల వరకు మాత్రమే పనిచేయించాలని అన్నారు. అదేవిధంగా కార్మికులకు పనిముట్లు చీపుర్లు, పారలు, సబ్బులు,నూనె లను ఇవ్వాలని అన్నారు. కార్మికులకు రావలసిన ఆరు నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, పనిచేస్తున్న కార్మికులు మరణించిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరము



డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, కమిషనర్ జాదవ్ కృష్ణ లకు ఇచ్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పర్వయ్య, పెద్ద గంగమని, మరియమ్మ, భూమయ్య, అబ్బయ్య, సాయిలు, లావణ్య, శంకరమ్మ, లక్ష్మి, పవన్, నవీన్, గాదం రాజు, లాలయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## -మే 1న 'దుమ్ముగూడెం'లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

## - భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు రావాలని నేతల పిలుపు

చర్ల, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): చర్ల మండలం లో శనివారం జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో మే 1వ తేదీన నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

శనివారం మండలంలోని పెద్దమిడిసిలేరు మరియు చర్ల పట్టణాల్లో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానె రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల్లో ఉత్సాహం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 1న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ప్రభుత్వ విప్ రేగ కాంతారావు విచ్చేస్తున్నట్లు తెలిపారు. చర్ల మండలం నుండి పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

- ఎన్నికల నగారా గెలుపే లక్ష్యం

రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు కార్యకర్తలు ఇప్పటి నుండే సమరోత్సాహంతో సిద్ధం కావాలని నేతలు సూచించారు, పార్టీ కోసం



కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు,చర్ల మండలంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాతని రాము, సయ్యద్ అజీజ్, ఎడ్ల రామదాసు, నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, యువజన నాయకులు తడికల బుల్లెబ్బాయి, గడంశెట్టి కిషోర్, పసికంటి సంతోష్, వంకాయల వినోద్, ఎన్నమూరి సృజన్, కుక్కడపు సాయి, సాంబశివరావు, శ్యామల, రామారావు, ఎస్టీ సెల్ సెక్రటరీ కారం కన్నారావు మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

కడప,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): జిల్లాలో పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఆయిల్ కంపెనీ డిపోల నందు ప్రజల రోజువారీ అవసరాలకు సరిపడా ఇంధన నిల్వలు ఉ న్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ఆయిల్ కంపెనీ సేల్స్ అధికారులు, పౌర సరఫరా అధికారులు మరియు పెట్రోలియము డీలర్లతో సమావేశము నిర్వహించారు.

ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.జిల్లాలోని మొత్తం పెట్రోల్ బంకులలో (ఐఓసీ-65, బీపీసీఎల్-58, హెచ్పీసీఎల్-92, నయారా-14, రిలయన్స్ జియో-5) ఉన్నాయని తెలియజేశారు. ప్రైవేటు రంగ సంస్థలకు చెందిన బంకుల నందు పెట్రోలు/డీజిలు ధరలు పెరగడము వలన సదరు బంకుల్లో అధిక శాతం డీజిల్ విక్రయాలు తగ్గిపోయాయని, సదరు వినియోగదారులంతా ప్రభుత్వ రంగ సంస్థల బంకులకు వస్తున్నారన్నారు.



దీంతో వినియోగం పెరిగడంతో.గతంలో కాంట్రాక్టర్లు, ఇతర బల్క్ వినియోగదారులు గతంలో నేరుగా ఆయిల్ కంపెనీ నుండి డీజిల్ కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ధరలు పెంచడము వలన ఇప్పుడు వారంతా ప్రభుత్వ రంగ డీలర్ల నుంచి డీజిల్ కొనుగోలు చేస్తున్నారన్నారు. పరిశ్రమల అవసరాలకు సరఫరా చేసే డీజిల్ ధర లీటరుకు రూ. 152 వరకు చేరింది. దీంతో వీరు కూడా ప్రభుత్వ రంగ బంకుల్లోనే డీజిల్ కొంటున్నారు. పెట్రోలు కొరత లేదని కాని భయంతో వాహనదారులు అవసరానికి మించి కొనుగోలు చేస్తు న్నారు అధికశాతం మంది ఫుల్ ట్యాంక్ చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ఎవరూ ఇంధన కొరత వస్తుందని ఆందోళన చెందాల్సినపనిలేదని,ఆందోళనతో అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అపోహలకు లోనుకాకుండా ప్రజలు ఎప్పట్లాగే తమ సాధారణ వినియోగాన్ని కొనసాగించాలని కోరారు.

ఒకవేళ ఎక్కడైనా బంకుల్లో ఇంధనం తక్కువైతే వెంటనే అక్కడ నిల్వలు అందుబాటులోకి తెచ్చేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందు కొరకు డీలర్లు కూడా టోల్ ఫ్రీ నెంబరు 1967 కు ఫోను చేసి నిల్వలు అయిపోయిన విషయము ప్రభుత్వ దృష్టి తీసుకొని రావచ్చునని తెలియజేశారు. డీలర్లు పెట్రోల్, డీజిల్ అనవసరంగా కొనుగోలు చేసి నిల్వలు దాచిపెట్టి, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెల్పి చెప్పారు.

అలాగే కడప జిల్లాలో పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఆయిల్ కంపెనీ డిపోల నందు ప్రజల రోజువారీ అవసరాలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు

# బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా తాండ్ర రవీందర్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర ) : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. బీజేపీని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ నియమ,నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి కొప్పు భాషా, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, పార్టీ పెద్దలకు తాండ్ర రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముగిసిన జనాభా గణన ఎన్యూమరేటర్ల రెండో బ్యాచ్ శిక్షణ

మల్హర్, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలో జనాభా గణన విధులకు సంబంధించి ఎన్యూమరేటర్ల రెండో బ్యాచ్ శిక్షణ శనివారం విజయవంతంగా పూర్తయిందని మండల తహసీల్దార్ కె. రవి కుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి విధులకు సంబంధించిన కీలక సూచనలు చేయడంతో పాటు, వారికి అవసరమైన నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు మరియు గణన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రెండో బ్యాచ్‌లో మొత్తం 23 మంది గణకులు మరియు 04 మంది పర్యవేక్షకులు శిక్షణ పొందారని వివరించారు. క్షేత్రస్థాయిలో గణన ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం

## -కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 27 నుంచి మే 2వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రకటించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించి, అనాథ పిల్లలు, యువత, పసిబిడ్డల ఆరోగ్యం, భద్రతపై ఈ వారం రోజులు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వివరించారు. ప్రణాళికలో భాగంగా తొలిరోజైన ఏప్రిల్ 27న 18 ఏళ్లు నిండిన అనాథ, పాక్షిక అనాథ పిల్లలకు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించి, వారికి బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డులతో పాటు రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించే పి ఎం జె ఏ వై హెల్త్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 28న బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సులు, 29న సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నిరోధంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, అదే రోజు ప్రతి గ్రామంలో 'బాల గ్రామసభలు' ఏర్పాటు చేసి చిన్న పిల్లల సమస్యలపై చర్చించనున్నారు. ఏప్రిల్ 30న అంగన్‌వాడీల ద్వారా అనాథ పిల్లల వివరాల సేకరణకు సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. కార్యక్రమం చివరి దశలో మే 1వ తేదీన రిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక 'హెల్ప్ డెస్క్'ను ఏర్పాటు చేసి, 0-5 ఏళ్ల పిల్లలకు సంపూర్ణ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, మే 2వ తేదీన మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉన్న హాట్‌స్పాట్‌లను గుర్తించి అవగాహన కల్పించడంతో పాటు, బడి మానేసిన యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి తిరిగి వారిని విద్యా మార్గంలోకి మళ్లించేలా చర్యలు చేపడతారని వివరించారు. ఈ 7 రోజుల కార్యక్రమాలను మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఆర్పీఎస్కే బృందాలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 8లో సీసీ రోడ్డు వేయాలి

## సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర ) : జీహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ వార్డ్ కమ్మగూడ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో రోడ్డు నెంబర్ 8లో సీసీ రోడ్డు వేయాలని డ్రైనేజ్ లైన్ పొడిగించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... సుందరయ్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8 సీసీ రోడ్డు వేయాలని కమిషనర్ ని కోరడం జరిగిందన్నారు. కమ్మగూడ పరిధిలోని మస్కట్ డైరీ రాజ రంజిత్ కాలనీ సాయి ప్రియ టీచర్స్ కాలనీ కమ్మగూడ వివిధ కాలనీలలో నుంచి వచ్చే మురుగునీరు లక్ష్మీ నగర్ సుందరయ్య కాలనీ దగ్గరలో వదిలేయడం జరిగిందన్నారు. దీనివల్ల సుందరయ్య నగర్ కాలనీవాసులు అనేకమంది విష జ్వరాల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ యొక్క మురుగునీరు పైపులైను తొర్రూర్ రోడ్ వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు ఏర్పుల నరసింహ, తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్, మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్ పార్టీ శాఖ కార్యదర్శి కృష్ణ, నాయకులు సత్యం, మాధవరెడ్డి, శంకర్ నాయక్, రవినాయక్, సామెల్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఎమ్మెల్యేకు బండి రమేష్ సవాల్

## "10 ఏళ్లలో అభివృద్ధి శూన్యం... ఒక్క ప్రాజెక్ట్ చూపించు"



కూకట్ పల్లి, ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 25 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ సవాల్ విసిరారు. గత 10 సంవత్సరాల పాలనలో కూకట్‌పల్లికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, 90 శాతం అభివృద్ధి జరిగిందని చెప్పే మీరు చేసిన చెప్పుకోదగ్గ ఒక్క ప్రాజెక్టును చూపించాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించడంపై ఎమ్మెల్యే విమర్శించడం సరైంది కాదన్నారు.

చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపుతున్నారని ఆరోపిస్తూ, మీ హయాంలో ఐడిఎల్ వద్ద ఉన్న 40 మంది చిరు వ్యాపారులను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వారికి స్థలం కేటాయించకపోయిన మీరు ఇప్పుడు మాట్లాడే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లిలో బలంగా ఎదుగుతోందని, నియోజకవర్గ స్థాయిలో అనేక మందికి పదవులు ఇచ్చామని తెలిపారు. టెంపుల్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. కూకట్‌పల్లి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, డిగ్రీ కాలేజీకి రూ. 2.5 కోట్లు సమీకరించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మీ హయాంలో శిలాఫలకం వేసిన 100 పడకల ఆసుపత్రి పనులు కొనసాగుతున్నాయని, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. క్రీడల కోసం పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, తాము మాటలకే పరిమితం కావడం లేదని అన్నారు. మార్కెట్లు, దేవాలయాల వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, మీ అనుచరులు కబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఐడిఎల్ భూములు, హానర్ హోమ్స్ వ్యవహారంపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. మూసాపేట్ జంక్షన్‌లో రూ.170 కోట్లతో ఫ్లైఓవర్, జేఎన్టీయూ వద్ద స్కైవాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అధికారులను బెదిరించి పనులు చేయించడం సరికాదని, నిజమైన అభివృద్ధి కనిపించాల్సి ఉందన్నారు.

బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో మీ పాత్ర లేదని, అది ఇతర నాయకుల కృషి ఫలితమని తెలిపారు. కెపిహెచ్‌బీ, మార్కెట్ దుకాణాల కేటాయింపుల్లో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలకు మీరు కారణమా కాదా అని ప్రశ్నిస్తూ, భువనవిజయం బిల్డింగ్‌పై కూడా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. మూడు కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు చేరువై సేవ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గోపాల్ నగర్‌లో పార్క్ లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ, 10 ఏళ్లలో ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తమ హయాంలో హైడ్రా ద్వారా 3300 గజాల్లో పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.

స్థానిక సమస్యల పరిష్కారంలో విఫలమైన ఎమ్మెల్యే ఇప్పటికైనా ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని బండి రమేష్ సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

**- ఎన్.యు.జె. (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల పిలుపు**

**హైదరాబాద్ వేదికగా రెండ్రోజుల సదస్సు విజయవంతం..**

**'తెలంగాణ రైజింగ్'పై జాతీయ ప్రతినిధులకు వివరణ**



హైదరాబాద్, ఏప్రిల్ 25: దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ రెండ్రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత, హక్కుల సాధనపై కీలక తీర్మానాలు చేశారు.

తొలిరోజు: శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం -- మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి

సమావేశాల మొదటి రోజు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ, గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని నిర్దేశించే జర్నలిస్టులను కూడా కార్మిక సంక్షేమ పరిధిలోకి తీసుకువచ్చి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

రెండవ రోజు: ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టుల పాత్ర- ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య

రెండవ రోజు సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్రను ఆయన కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో పోరాడాల్సిన అవసరం ఉందని, అందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ రైజింగ్: అభివృద్ధి పథంలో నవ రాష్ట్రం

ఈ సమావేశాలలో ప్రధాన ఆకర్షణగా "తెలంగాణ రైజింగ్" అంశం నిలిచింది. ఈ సెషన్‌లో హాజరైన ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన జాతీయ స్థాయి జర్నలిస్టులకు తెలంగాణ అభివృద్ధి నమూనాను సమగ్రంగా వివరించారు.

కీలక తీర్మానాలు

సమస్త జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన బోర్డుల ఏర్పాటు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించారు. హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ అభివృద్ధిని చూసి జాతీయ ప్రతినిధులు అబ్బురపడ్డారు. ఈ సమావేశం జర్నలిస్టుల ఐక్యతకు కొత్త శక్తిని ఇచ్చిందని సురేష్ శర్మ అన్నారు. ఈ రెండు రోజుల సదస్సు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని నేతృత్వంలో జరుగగా సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాల పార్టీనిధులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఆయూబ్, డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వివేక్, సామాజిక వేత్త శ్రీ కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అనుకూలంగా మైదానాన్ని తీర్చిదిద్దుతాం:

**- దేవర సమతావెంకట్ రెడ్డి**



చేవెళ్ల,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): పట్టణంలోని క్రీడామైదానాన్ని శుభ్రంగా ఉంచి యువతకు అనుకూల వాతావరణం కల్పిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారం పెరగడంతో ఆటలకు ఆటంకం ఏర్పడిందని క్రీడాకారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో శనివారం శుభ్రత చర్యలు ప్రారంభించారు. మైదానంలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, పిచ్చి మొక్కలను తీసివేసే పనులు ప్రారంభించారు. వేసవి సెలవుల సమయంలో యువత ఉదయం, సాయంత్రం వేళల్లో వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. క్రీడలకు అనువైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్మన్ కాసుల రాములుగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజఆగిరెడ్డి, అత్తెల్లి మానిషాఅనంతరెడ్డి,ముదవత్ కృష్ణ నాయక్, మధుసూదన్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, నాయకులు ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఐసీసీసీలో మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్.**

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బి. ఆర్. ఎస్ నాయకులు.



బాన్సువాడ ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర). బాధిత కుటుంబాలను శనివారం పరమాసించిన బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నసురుల్లాబాద్ సీనియర్ నాయకులు గుడిసెల నర్సింలు గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచుపల్లి గ్రామానికి చెందిన అఫ్రోజ్ తండ్రి ఈటీవల రోడ్డు ప్రమాదం లో మరణించడం జరిగింది. నిజామాబాద్ వెళ్లి వారి కుటుంబాని నీ పరామర్శించి అలగే మోస్రా కి చెందిన కోత్మిర్కర్ విజయ్ ఈటీవల బైక్ ప్రమదము లో కాలు ఫ్యాక్చర్ కావడము తో వారి ఇంటి కి వెళ్లి వారి ని పరమార్శించారు. నసురుల్లాబాద్ మండల నాయకుడు నరసింహులు గౌడ్ తల్లి అనారోగ్యము గా ఉండటము వలన వారి ఇంటికి వెళ్లి చూసి రావడం జరిగింది. ఈ కార్యక్రమాము లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్ నసురుల్లాబాద్ మండల టేకుర్ల సాయిలు, ప్రశాంత్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ఆన్లైన్ ద్వారా స్వచ్ఛందంగా నమోదు చేసుకోవచ్చు...

బోధన్, ఏప్రిల్25 (విజన్ ఆంధ్ర) : రాబోయే జనగణన 2026--2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ఈ నెల 26 నుండి 10మే 2026 వరకు నిర్వహించనున్నట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రోజులలో ఆన్‌లైన్ స్వీయ గణన పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయన్నారు. ఈ ప్రశ్నలు సరళమైనవి అవసరమైన జనాభా సంబంధిత సమాచారాన్ని సేకరించడానికి రూపొందించబడ్డాయని వివరించారు. ప్రజలు https://se.census.gov.in అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ అవ్వాలి అని సూచించారు.

# ఐటీసీ కర్మాగారం లో వద్ద ముగిసిన 24 గంటల నిరసన దీక్ష



**కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన నేతలు.**

భద్రాచలం ఐటీసీ అడ్మిన్ వద్ద ×చీఖజ మిత్రపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన 24 గంటల నిరసన దీక్ష శనివారం ఉదయం 8.30ని లకు విజయవంతంగా ముగిసింది. 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించడమే లక్ష్యంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఈ పోరాటాన్ని నిర్వహించారు. గత 24 గంటలుగా అడ్మిన్ బ్లాక్ ఎదుట బైఠాయించిన కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల సీనియర్ కార్మిక నాయకులు ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు గారు మాట్లాడుతూ

ఈ నిరసన దీక్షలో గత 24 గంటలుగా మంచినీరు, ఆహారం తీసుకోకుండా కఠినమైన దీక్షతో ×చీఖజ ప్రధాన కార్యదర్శి కార్మిక నాయకుడు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు శ్రీ యారం పిచ్చి రెడ్డి గారు దీక్ష నిర్వహించారని. ఈ సందర్భంగా కార్మిక పక్షం నుండి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారుకార్మికుల చెమటతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం, మన న్యాయమైన వేతన ఒప్పందం విషయంలో కాలయాపన చేయడం తగదన్నారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి మెరుగైన వేతన పెంపును ప్రకటించని పక్షంలో, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. అలాగే మాతోపాటు 24 గంటలు దీక్షలో ఉండి మాకు బలాన్ని చేకూర్చిన కార్మిక సోదరులు అందరికీ కూడా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**- కొండ రాజమ్మ**

**- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**



మల్హర్, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన గుంటి లక్ష్మయ్య ఇటీవల మరణించగా తొమ్మిదవ రోజు సందర్భంగా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి 25 కేజీల బియ్యం బ్యాగును మరియు నిత్యావసర సామాగ్రిని అందజేశారు. ప్రభుత్వం మరియు తామంతా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు యూత్ అధ్యక్షులు లాకావత్ రాజేందర్, దేవాలయ కమిటీ అధ్యక్షులు లచ్చయ్య, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, పెరుమళ్ళ మల్లేష్, గుంటి బాపు, బిస్కుల అశోక్, సురేష్, శ్రీనివాస్, పెరుమండ్ల సమ్మయ్య, గుంటి రాజయ్య, జంగ సత్యం, ఎల్లయ్య, కుమార్, నిరటి విష్ణువర్ధన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...

**- 5% శాతం రాయితీ పొందండి**

**- ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 25: ప్రభుత్వం అందిస్తున్న ఎర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్నుపై 5% ప్రత్యేక రాయితీ లభిస్తున్నదని, ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలు తప్పక వినియోగించుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఈ రాయితీ కింద కింది డివిజన్ల పన్ను చెల్లింపుదారులు లాభపడవచ్చు: హైదర్ నగర్, భాగ్యనగర్, శంషిగూడ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఎర్లీ బర్డ్ పథకం లక్ష్యం రూ. 30 కోట్లు కాగా, ఇప్పటికే రూ. 15 కోట్లు వసూలు కావడం విశేషం. ప్రజల సహకారం వల్ల మంచి స్పందన లభిస్తున్నదని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రాయితీ పొందడానికి ఈ నెల 30వ తేదీ చివరి గడువు మాత్రమే కాబట్టి, పన్ను చెల్లింపుదారులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ ఆస్తి పన్నులు చెల్లించి 5% రాయితీ ప్రయోజనం పొందండి. "ప్రతి పౌరుడు తన బాధ్యతగా పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలి" అని డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పిలుపునిచ్చారు.



## క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**- రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం**

కారేపల్లి,ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామంలో రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు తిరుమలరావు మాట్లాడుతూ గుడిపూడి వెంకటరావమ్మా జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు మండలాల నుంచి 40 కి పైగా టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడాకారులు క్రీడల పట్ల ప్రావీణ్యతను ప్రదర్శిస్తూ అందరి మనసులు గెలవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య చిట్టిబాబు, దుగ్గినేని సత్యనారాయణ, కంటగాని కమలాకర్, కంటగాని కిషోర్, భూక్యా విజయ్, లాయర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన హుస్నాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ.ఎన్. రాంచందర్ రావుని మర్యాద పూర్వకముగా కలిశారు. హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలను వివరించారు. అనంతరం రాంచందర్ రావు పార్టీ కార్యక్రమాల గురించి, పార్టీ ఇచ్చిన ఆందోళన కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ సంస్థాగతంగా జరిగే ప్రశిక్షణ తరగతులను నిర్వహించాలని, అందరిని కలుపుకొనిపోవాలని పలు సూచనలు చేసినట్లు శంకర్ బాబు తెలిపారు.

# మీడియా వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెంచాలి

**మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 25: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓను అనుసరించి నిబంధనలు పాటించాలని అన్నారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.



ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంతకుముందు కమిటీ సభ్యులు అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి తమ అనుభవాలను పంచుకొని, ఈ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగే విధంగా పలు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా అదనపు కలెక్టర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రవిచందర్, రామారావు, ప్రసాద్, భూపాల్, అబ్దుల్ సామీ, మహమూద్, డిపిఆర్వో స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- గాంధీ ఆస్పత్రి మార్చురితో మృతదేహం**

చౌటకూర్ ఏప్రిల్ 25( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండలం పరిధిలోని శివంపేట్ గ్రామ శివారులో సంగారెడ్డి నాందేడ్ హక్కులు 161 జాతీయ రహదారి పై ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందుడు . పుల్కల్ ఎస్సై నల్లా విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల తొమ్మిదవ తేదీన 60 సంవత్సరాలు గల వయసు వ్యక్తికి తలపై గాయాలతో అపస్మారక స్థితిలో కనిపించడం. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఎన్ హెచ్ఏఐ అంబులెన్స్ సిబ్బంది. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించారు అయితే,పరిస్థితి విషమించడంత 17 వ తేదీన మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ కి గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడికి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు చామన ఛాయ రంగు ,5.4 అడుగులు ఎత్తు కలిగి ఉండి, తెలుపు రంగు ఫుల్ షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నారని మృతదేహం గాంధీ ఆస్పత్రిలో మార్చురిలో భద్రపరచినట్టు ఎస్సై విశ్వజన్ తెలిపారు. ఎవరైనా సదరు వ్యక్తిని గుర్తు పట్టినట్టయితే పుల్కల్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712656754 కు సమాచారం అందించాలని ఆయన కోరారు

# వడదెబ్బతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

బెల్లంపల్లి ఏప్రిల్ 25 : ఎండల తీవ్రత మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కొట్రంగి జయరాం (40) వడదెబ్బ కారణంగా మృతిచెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జయరాం శుక్రవారం పని నిమిత్తం బెల్లంపల్లి వెళ్లి వచ్చాడు. అక్కడ ఎండ తీవ్రతకు గురై మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నాడు. అనంతరం సాయంత్రం నుంచి వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.

కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని భావించి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని అక్కడికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే జయరాం మృతిచెందాడు.

మృతుని భార్య కొట్రంగి నీలబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సవపంచనామ నిర్వహించారు. వడదెబ్బ కారణంగానే మృతి సంభవించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# మలేరియాపై అవగాహన

## కాటారంలో ర్యాలీ

కాటారం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాటారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా సోకుతుందని తెలిపారు. దోమలు కుట్టకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, ఇంటి తలుపులు, కిటికీల గుండా దోమలు ఇంటి లోపలికి రాకుండా జాలీలు అమర్చుకోవాలని సూచించారు. మస్కిటో కాయిల్స్ వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ఎం మౌనిక, డాక్టర్ సుమన్, డాక్టర్ వందన, డాక్టర్ గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ శ్యామల, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, ఫార్మసిస్ట్ రసియా, డిపిఓ ప్రవీణ్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, లలిత, స్వరూప, రాణి వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా రేవణ సిద్ధేశ్వర జయంతి

జహీరాబాద్ ఏప్రిల్ 25 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలంలోని ఈద్దులపల్లి గ్రామ శివారులో వెలసిన జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి జయంతోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం అంకురార్పణ, ధ్వజారోహణం, విఘ్నేశ్వర పూజలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, శిఖర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదనంతరం నైవేద్యం, హారతి కార్యక్రమాలు భక్తి భావంతో కొనసాగాయి. ఈద్దులపల్లి, ఝరాసంగం, మేదపల్లి, దేవరంపల్లి, గినియార్‌పల్లి తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. మాతృశ్రీ మఠం శివలీలమ్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతుండగా, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బసవరాజ్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య పాటిల్, పాండు, నాగరాజు, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# పేరువంచ గ్రామం లో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన అధికారులు

కల్లూరు,ఏప్రిల్25(విజన్ ఆంధ్ర ) మండల పరిధిలో పేరువంచ గ్రామం లో కోర్లగూడెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో శనివారం కొనుగోళ్లు ప్రారంభించి బస్తాలు లారీల ద్వారా మిల్లర్లకు తరిలించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులైనా కొనుగోలు చేయకపోవడంతో మండలం లోని కొన్ని గ్రామాలలో నిరసన లకు దిగగా కొందరు రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య విన్నవించుకోగా స్పందించిన అధికారులు ఎట్టకేలకు రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయటంతో అధికారులకు, సొసైటీ లకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు.సకాలంలో రైతులకు అవసరమైన బస్తాలు ఇవ్వాలని, వేగంగా కొనుగోలు చేసి మిల్లర్ లకు తరలించాలని రైతులు కోరారు



# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే,అన్నప్రసాన వేడుకలు

కోహెడ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 25: కోహెడ మండలం వింజపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఉత్సహంగా "గ్రాడ్యుయేషన్ డే " అన్నప్రసాన కార్యక్రమం నిర్వహణ అంగన్వాడి టీచర్ సునీత,అంజవ్వ ల ఆధ్వర్యంలో అన్నప్రసాన కార్యక్రమం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ జీవన్ రెడ్డి,అంగన్వాడీ సూపర్వైజర్ సాయి భవాని ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అంగన్వాడీ దశలో పిల్లలకు అందించే ప్రాథమిక విద్య,సంస్కారాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ టోపీలు ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పిల్లల విద్యా ప్రస్థానంలో ఈ వేడుక ఒక మధురమైన గుర్తుగా నిలిచింది.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ద్యాగటి సురేందర్,వార్డు సభ్యులు మంద స్రవంతి,అంగన్వాడీ సహాయకురాలు,ఆశ వర్కర్స్,బాలింతలు,పిల్లలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావం చాటిన నేతకాని ఫౌండేషన్

కాటారం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి, సేవా భావం చాటిన నేతకాని సేవ ఫౌండేషన్ సభ్యులు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలంలోని పరికిపల్లె గ్రామానికి చెందిన బౌతు లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ, భూపాలపల్లిలోని యోధ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సేవ ఫౌండేషన్ సభ్యులు ఆమెను ఆసుపత్రిలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సేవ ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరి అశోక్ మాట్లాడుతూ, సమాజంలో బాధలో ఉన్నవారికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్ మాట్లాడుతూ, అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుభూతి, సహకారం పెంపొందించడం తమ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బీరెల్లి మహేష్, గోగుల రాజేష్, గజ్జెల రాజేందర్, గోమాస మధు తదితరులు పాల్గొని బాధితురాలికి మానసికంగా ధైర్యం నింపారు.

# కేసీఆర్ లేకపోతే కవిత ఉనికి లేదు

### - జడ్పీ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్

కాటారం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేకపోతే కవిత రాజకీయ ప్రస్తానమే లేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అంశమని, అలాగే అధికార పార్టీ మీద ఎక్కడ ఆమె విమర్శించినట్టుగా లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ అన్నారు. కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ మీద జక్కు శ్రీహర్షిణి రాకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ ని, దేశంలో పాలిస్తున్న బీజేపీ పార్టీలను ఒక్క మాట కూడా ఆమె అనలేకపోయిందని విమర్శించారు. రెండు నిమిషాలు మాత్రమే ఆయా పార్టీలను విమర్శించినప్పటికీ, తన ప్రసంగం మొత్తం కేసీఆర్ పైనే విమర్శిస్తూ కొనసాగిందని అన్నారు. కెసిఆర్ కు ప్రజల్లో ఉన్న ఆదరణ ఎదుర్కోలేక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మిమ్మల్ని ముందుకు తీసుకువచ్చి, కెసిఆర్ కి వెన్నుపోటు మీచే పొడిపించాలని చూస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు ఉన్న అధికార దాహాన్ని మీద్వారా నెరవేర్చుకోవాలని, కేవలం అధికారం కోసమే ఈ పార్టీ ఏర్పడిందనీ బలంగా తెలంగాణ ప్రజలందరూ నమ్ముతున్నారని వివరించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ మొత్తం ప్రతి ఒక్క వర్గం సుఖంగా, సంతోషంగా జీవనం సాగించారని, కాగా ఈరోజు ఈ రాష్టంలో ఒక దుర్మార్గుడి పాలన నడుస్తా ఉన్నదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీ వ్యక్తిగత కారణాలతో ఏర్పాటు చేయబడిన ఈ పార్టీ ఎప్పటికి కూడా కొనసాగదని , నిలవదు అనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాననీ తెలిపారు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో చాలామంది వారి వారి వ్యక్తిగత కారణాలతో, కొత్త పార్టీలను స్థాపించారని, అందులో కోదండరాం, విజయశాంతి, దేవేందర్ గౌడ్, జనార్ధన్ రెడ్డి ఉన్నారనీ, ఇలా ఎంతోమంది కొత్త పార్టీలను పెట్టి కేవలం వారి వ్యక్తిగత కారణాలను ప్రజా సమస్యలుగా చూపించాలని ప్రయత్నం చేశారనీ గుర్తు చేశారు. వ్యక్తిగత కారణాలతో ఏర్పడిన పార్టీలు ఎప్పుడూ తెలంగాణ రాష్ట్రంలో నిలబడలేదనే విషయాలు చరిత్ర చెబుతున్నదని అన్నారు. ఆనాటి పార్టీలు ప్రస్తుతం వాళ్ళందరూ ఎవరికి కొమ్ము కాస్తున్నారనేది తెలంగాణ ప్రజలందరికీ తెలుసనీ , రేపు మీరు కూడా అదే రాజకీయ పార్టీలలోకి వెళ్తారని మాకు అందరికీ అర్థమవుతున్నదనీ సవివరంగా పేర్కొన్నారు. షర్మిల వారి అన్న జగన్ మీద ఒక పార్టీని స్థాపించి, చివరికి కాంగ్రెస్ పార్టీలో పార్టీని విలీనం చేసి కొనసాగుతున్నారనీ , మీరు కూడా అదే పార్టీలో చేరుతారనే అనుమానాలు తెలంగాణ ప్రజలందరిలో కూడా ఉన్నాయని అన్నారు. మీలాంటి రాజకీయ శక్తులు, స్వార్థాల కోసం రాజకీయ పార్టీలను పెట్టినంత మాత్రాన కెసిఆర్ ని ఎదుర్కొంటామని భ్రమ పడడం మీ యొక్క తప్పుడు ఆలోచన విధానాన్ని తెలియజేస్తుందని, ఈ సందర్భంగా కేసీఆర్ ని విమర్శించిన కవిత తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జక్కు శ్రీహర్షిణి రాకేష్ తెలిపారు.



## జన గణన-2027 మే 11 నుండి ప్రారంభం
## కల్లూరు తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు



కల్లూరు, ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2027 జనాభా గణన సర్వేను మే 11 నుండి జూన్ 9 వరకు సర్వేకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు అన్నారు. శనివారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి పేస్ లో కల్లూరు మండలం లోని రూరల్ సూపర్వైజర్లు- ఏన్యుమరేటరర్లకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని సమగ్ర సర్వే జనాభా లెక్కలు ప్రతిష్టాత్మంగా చేపట్టేందుకు ఇండ్ల గణన, ఇండ్ల జాబితా సంబంధించిన హెచ్ ఎల్ ఓ యాప్ డిజిటల్ ద్వారా ఇంటిలోని సభ్యుల సంఖ్య సర్వే నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఏన్యూమిరేటర్స్ కి 300 ఇండ్లు కేటాయించి ఎనిమిది వందల వరకు జనాభా ప్రాతిపదికన సర్వే నిర్వహించేందుకు ఫేస్ వన్ లో మూడు రోజులు పాటు ట్రైనింగ్ జరుగుతుందని ఈ ట్రైనింగ్ మే 6 వరకు నాలుగు ఫేసులు వారీగా టీమ్ లకు శిక్షణ ఇవ్వటం ఉంటుందని కల్లూరు మండలంలోని రూరల్ సూపర్వైజర్లు ఇనుమురేటర్స్ కి శిక్షణ అనంతరం కల్లూరు మున్సిపాలిటీలోని మరొక రెండు టీములకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ కవిత, సూపర్వైజర్లు పోట్రూ మధు, ఎం. సత్యం, టెక్నికల్ అసిస్టెంట్ ఉబ్బన నరేంద్ర పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీ ప్రమోషన్లలో సమన్యాయం పాటించాలి

**- ఎస్ జి టి జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ డిమాండ్......**



బాన్సువాడ ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర). ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీ ప్రమోషన్లలో సమావేశం పాటించాలని శనివారం కామారెడ్డి జిల్లా ఎస్ జి టి ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2026 మే జూన్ నెలలో బదిలీల ప్రక్రియ చేపడుతుశీది. కానీ ప్రమోషన్స్ ఇవ్వడం గురించి ఎలాంటి విషయం చెప్పడం లేదు. ఈ సందర్భంగా ఎస్ జి టి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం బదిలీల ప్రక్రియ ఏదైతే చేపడుతుందో విద్యా శాఖలో ఉన్నటువంటి అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులకు లాభం చేకూర్చే విధంగా ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్ జి టి ఉపాధ్యాయుల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు సమస్యలను పరిష్కరించ కుండా తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని అన్నారు. మిగిలి ఉన్న డి ఏ లను విడుదల చేసి, పి ఆర్ సి ప్రకటించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరశీ నుండైనా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి ని నియమించే విధంగాచూసి ప్రాథమిక పాఠశాలల ను కాపాడాలని, 10 వేల పి ఎస్ హెచ్.ఎం పోస్ట్ లను మంజూరు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి వారి హనుమాన్లు, గౌరవాధ్యక్షులు బెజగం వెంకటరమణ, ఉపా ధ్యక్షులు షహీద్, నరసిహరాజు, ప్రవీణ్ , నిఖిల్, దశరద్, ఫయాజ్, ప్రవీణ్ కుమార్, రాములు, అనూష, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

## - ఎంపీడీవో కుమార్



నెల్లికుదురు ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర; గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు. నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులకు రెండవ దఫా శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఎంపీడీవోహాజరై మాట్లాడుతూ తమ తమ వార్డులలోని సమస్యలను ఎప్పటికప్పుడు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేసేవారు వార్డు సభ్యులేనని గుర్తు చేశారు.బేషజాలకు, ప్రతిష్టకు ప్రతికారాలకు,పోకుండా, సమిష్టిగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రెండు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలలో శిక్షకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యుల అధికారాలు, విధులు, సమస్యల పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మ, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 'చిన్న కేరళ

## కందిపాడులో ఈత చెట్ల కౌగిలిలో మట్టి ఇల్లు



చర్ల, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర): ప్రకృతి ఒడిలో పల్లె అందాలే వేరు, ఆ అందాలకు కాస్త సృజనాత్మకత తోడైతే, అది మారుమూల ఏజెన్సీ గ్రామమైనా సరే పర్యాటక ప్రాంతాన్ని తలపిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలోని కందిపాడు గ్రామంలోని నూప జోగయ్య ఇంటి ముందు రెండు ఈత చెట్లను పెంచి ఆ ఇంటికి ఒక కళ తెచ్చాడు, ఈ సుందర దృశ్యం ఇప్పుడు చూసేవారిని కట్టిపడేస్తోంది. మన రాష్ట్రంలో ఉంటూనే, కేరళలోని ప్రకృతి అందాలను చూస్తున్నామా అన్న అనుభూతిని కలిగిస్తోంది

- ప్రకృతితో పెనవేసుకున్న జీవనం

సాధారణంగా గిరిజన ప్రాంతాల్లో పోడు భూముల వద్ద మట్టి ఇళ్లను నిర్మించుకోవడం పరిపాటే, కానీ ఈ కుటుంబం తమ ఇంటిని నిర్మించుకున్న తీరు ఎంతో ప్రత్యేకమైనది. ఇంటికి ఇరువైపులా రెండు ఈత చెట్లు ఏపుగా ఎదిగి, ఇంటికి రక్షణ కవచాల్లా, ప్రకృతి తోరణాల్లా నిలిచాయి. ఆ మట్టి గోడలు, పెంకుటిల్లు, రేకుల చుట్టూ ఉన్న పచ్చదనం మధ్య ఈ చెట్లు ఆ ఇంటికి ఒక నిండుదనాన్ని తీసుకువచ్చాయి. సిరులు కురిపిస్తున్న ఈత పళ్ళు

కేవలం అందానికే పరిమితం కాకుండా, ఆ కుటుంబం ఈ చెట్లను పెంచిన తీరు అద్భుతం. ప్రస్తుతం ఈ చెట్లు పుష్కలమైన ఈత పళ్ళతో కళకళలాడుతున్నాయి. బంగారు వర్ణంలో మెరుస్తున్న పళ్ళ గెలలు ఇంటి ముందు వేలాడుతుంటే, ప్రకృతి స్వయంగా ఆ ఇంటికి దిష్టి తీస్తున్నట్లుగా ఉంది. కష్టపడి సాగు చేసుకునే పోడు భూముల చెంతనే, ఇలాంటి సహజసిద్ధమైన ఫలాలను ఆస్వాదించడం ఏజెన్సీ వాసులకే సొంతమైన అదృష్టం

సాధారణంగా ఏజెన్సీలోని గిరిజన ఆదివాసీలు సహజ సిద్ధమైన నిర్మాణం చెట్లను నరకకుండా ఉంటారు చెట్లను దైవాలుగా పూజిస్తారు , వాటి మధ్యలోనే ఇంటిని అమర్చుకోవడం పర్యావరణం పట్ల వారికున్న మక్కువను తెలియజేస్తోంది.

మీరు ఈ ఇంటిని చూస్తే ఏదో ఒక మూల కచ్చితంగా ?కేరళ ను చూసిన అనుభూతి కలుగుతుంది, పొడవైన ఈత చెట్లు, వెనుక ఉన్న తాటి చెట్లు కలిసి ఈ ప్రాంతానికి ఒక 'మినీ కేరళ' లుక్‌ని ఇచ్చాయి.

ఇంటి సభ్యులు ఆ చెట్లను కంటికి రెప్పలా కాపాడటం వల్లనే, ఈరోజు అవి ఇంత భారీగా ఫలాలను ఇస్తున్నాయి

మనుషులు ప్రకృతిని ప్రేమిస్తే, ఆ ప్రకృతి తిరుగుప్రేమగా మనకు ఎంతటి ప్రశాంతతను, సంపదను ఇస్తుందో చెప్పడానికి కందిపాడులోని ఈ "ఈత చెట్ల ఇల్లు" ఒక సజీవ సాక్ష్యం, మారుమూల పల్లెల్లో దాగి ఉన్న ఇలాంటి మణిపూసలను వెలికితీసిన విజన్ ఆంధ్ర రిపోర్టర్ వార్త సేకరణలో భాగంగా కందిపాడు గ్రామ వెళ్ళినప్పుడు ఇలా తన కెమెరాతో క్లిక్ మనీపించడం తో ఈ వార్త వెలుగులోకి వచ్చింది

విజన్ ఆంధ్ర, చర్ల మండల రిపోర్టర్ జి.లక్ష్మణ్ కుమార్

## ఎండల నుంచి ఉపశమనం కోసం
## చలివేంద్రం: డీసీపీ భాస్కర్

బెల్లంపల్లి, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర : మండుతున్న వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు బెల్లంపల్లి కాల్టెక్స్ ఫ్లైఓవర్ టీ జంక్షన్ వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం మంఛిర్యాల డీసీపీ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణించే ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. వడదెబ్బ, డీహైడ్రేషన్ నుంచి రక్షణ కల్పించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరం లేకుండా ఎండలో బయటకు రావొద్దని, చిన్నారులను ఎండలో తిరగనివ్వవద్దని హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలతో పాటు వడదెబ్బ ముప్పు కూడా ఉన్నదని తెలిపారు. ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసిన బెల్లంపల్లి పోలీసులను డీసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ హనోక్, ఎస్ఐలు కిరణ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాలొన్నారు.

